18వ
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా



## భక్తులకు తాగునీరుకు
# ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలి



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** అన్నవరం సత్యనారాయణ స్వామి సన్నిధికి వచ్చే భక్తులకు తాగునీరుకు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శంఖవరం మండలం అన్నవరం సత్య నారాయణస్వామి ఆలయాన్ని దర్శించారు.ఈ సందర్భంగా దేవస్థానం ఈవో వి.సుబ్బారావు, వేద పండితులు జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రధాన ఆలయం, యంత్రాలయంలోని స్వామివారిని దర్శించుకున్నారు. నిత్యకళ్యాణ మండపం పక్కన ఉన్న మరుగుదొడ్లను జిల్లా కలెక్టర్ ఈసందర్భంగా పరిశీలించారు. కొండవాలు ప్రాంతానికి అనుకుని ఉన్న ప్రదేశాలను నెలకు ఒకసారి

- తరువాయి 2లో..



## ఆత్రేయపురం..పూతరేకులు..
# కల్తీ బాబోయ్ కల్తీ

- ధనాశతో బ్రాండ్‌కు తూట్లు - కల్తీ నెయ్యితో కేటుగాళ్ళ దందా
- ప్రయోగశాలలో బయటపడ్డ భాగోతం - నిరంతర తనిఖీలు తప్పవు

**: అడిషనల్ కంట్రోలర్ శ్రీనివాస్**






**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు సాధించిన ఆత్రేయపురం పూతరేకుల పేరు ప్రతిష్టలకు కొందరు కేటుగాళ్లు కల్తీ నెయ్యితో తూట్లు పొడుస్తున్నారు. ఆత్రేయపురం కేంద్రంగా పూతరేకులు తయారీలో కొందరు కేటుగాళ్లు కల్తీ నెయ్యి వాడకం నిజమే అని ఆహార భద్రతాధికారులు తేల్చి చెప్పారు. ఆత్రేయపురంలో కొన్ని షాపులనుంచి సేకరించిన నెయ్యి శాంపిల్స్‌ను హైదరాబాద్ ప్రయోగశాలలో పరీక్షలు నిర్వహించగా కల్తీ నెయ్యి వాడినట్లు నివేదిక వచ్చినట్లు ఆహారభద్రత అధికారులు ఉన్నతాధి కారులకు నివేదిక పంపించారు. సూర్య పత్రికలో ఆత్రేయపురం పూతరేకుల్లో నాణ్యత లేని కల్తీనెయ్యి వాడకంపై పలు కథనాలు రావడంతో ఆహారభద్రత అధికారులు ఆత్రేయపురంలో కొన్ని షాపులపై ఫిబ్రవరి 17న ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడులలో కొన్ని పూతరేకుల దుకాణాల్లో నాణ్యతలేని నెయ్యి వాడుతున్నట్లు తేలింది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించాలన్న అత్యాశతో కొందరు నాణ్యత లేని నెయ్యి వాడుతున్నట్లు ఆరోపణలు రావడంతో అప్పట్లో అధికారులు దాడులు నిర్వహించారు. ఆత్రేయపురం రేవులోని ఓముడిసరకు దుకాణంలో ఎటువంటి ముద్రితంలేని 150 కిలోలు, పాలకోవ తయారీ దుకాణంలో పదికిలోల నాణ్యతలేని నెయ్యి స్వాధీనం చేసుకున్నారు.పలుషాపుల్లో తనిఖీలు చేసి 8నమూనాలు సేకరించారు. కాకినాడ సహాయ ఆహార భద్రత అధికారి ఈసాంపిల్స్‌ను పరీక్షల కోసం హైదరాబాద్లోని ప్రయోగశాలకు పంపారు. సాంపిల్స్‌కు నిర్వహించిన పరీక్షల్లో మూడు నమూనాల్లో కల్తీ జరిగినట్లు గుర్తించారు. స్థానికషణ్ముఖ డిస్పోజబుల్ ముడిసరకు అమ్మకందారుడు, ఆత్రేయడ్రైఫ్రూట్స్, నెయ్యి విక్రయదారుడు, శివపార్వతి పాలకోవ, పూతరేకుల తయారీదారుల నుంచి సేకరించిన నమూనాల్లో నాణ్యత లేని కల్తీ నెయ్యిగా తేలిందని ఆహార భద్రతా అధికారులుకు నివేదిక వచ్చింది. దీనిపై యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన నెయ్యి వాడకపోయినా, తయారీ తేదీ లేకపోయినా, లైసెన్స్ లేకుండా దుకాణాలు నడిపినా కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆహార భద్రత అధికారి బి.శ్రీనివాస్ మేజర్ న్యూస్‌కి తెలిపారు. ఆత్రేయపురం కేంద్రంగా ధనార్జినే ధ్యేయంగా కొందరు అక్రమార్కులు చేస్తున్న కల్తీ నెయ్యి

- తరువాయి 2లో..

## కాలువ గట్ల నిర్మాణంలో
# ఆధునిక సాంకేతికత జోడింపు

- విధివిధానాలను రూపొందించడం జరుగుతోందన్న జిల్లా కలెక్టర్
- ఏటి గట్లు, డ్రైనేజ్ గట్లు బలోపేతంపై వివిధ విభాగాల ఇంజనీర్లతో సమావేశం




**అమలాపురం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సెంట్రల్ డెల్టాలో భౌగోళిక పరిస్థి తులు భూ స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని రహదారుల నిర్మా ణం, ఏటిగట్లు వంట కాలువలు గట్లు, మురుగు కాలువలు గట్లు క్రిందికి జారి పోకుండా ఉండి బలోపేతానికై కొబ్బరి పీచుతో తయారుచేసిన జియో టాక్స్ టైల్స్ మ్యాట్లతో ఆధునిక సాంకేతికతను జోడించి పదికాలాల పాటు మన్నికతో నిలిచేలా నిర్మించేందుకు విధివిధానాలను రూపొందిం చడం జరుగుతోందని జిల్లాకలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు వివిధ విభాగాల ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి జిల్లాలో రహదారులు కాలువలు ఏటి గట్లు, డ్రైనేజ్‌గట్లు బలోపేతానికి అవసరమైన సాంకేతికతను గూర్చి చర్చించారు. ఇప్పటికే వివిధ రహదా రులు వాటి తిరిగే ఓఎన్జిసిధాన్యం లారీ వంటి భారీ వాహనాల రద్దీకి అనుగుణంగా ప్రామాణిక ధరలకు అదనంగా సాంకేతికపరంగా ఖర్చులను జోడిస్తూ కిలోమీటర్‌కు

- తరువాయి 2లో..

## వైద్య విద్యార్థులు
# పట్టుదలతో చదవాలి

- వైద్య వృత్తి సేవాభావంతో ముడిపడి ఉంది - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** వైద్య విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, వైద్య వృత్తి సేవాభావంతో ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక మెడికల్ కాలేజీలో ప్రథమ వార్షికోత్సవం సందర్భం గా జిల్లా కలెక్టర్ ప్రశాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని , జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ గత సంవత్సరం వైద్య విద్యార్థులు 99శాతం ఉత్తీర్ణత సాధించడం శుభపరిణామం అని తెలిపారు.

వైద్య విద్యార్థులు కష్టపడి చదువుకొని వైద్యులుగా అయిన తరువాత అంకితభావంతో, ప్రజలకు సేవ చేయాలని తెలిపారు. వైద్య వృత్తి నోబెల్ ప్రొఫెషన్ అని కలక్టర్ కొనియాడారు. వైద్య విద్యార్థులు కష్టపడి చదువుకుంటూ బాధ్యతలు తెలుసుకుంటూ వైద్య సేవలు అందించేందుకు నైపుణ్యం పెంచుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా "సౌభాగ్య రక్త మిత్ర" లోగోను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఒకరు రక్తాన్ని దానం చేయడంవల్ల ముగ్గురికి ప్రాణదానం చేయ వచ్చుని తెలిపారు.

- తరువాయి 2లో..

# శ్రీ సత్యసాయి త్రాగునీరు యూనియన్ సమస్య పరిష్కారం దిశగా కలక్టర్ ప్రశాంతి చొరవ

- సమ్మె విరమణకు అంగీకరించిన ఉద్యోగులు
- బుధవారం ఉప ముఖ్యమంత్రి సమక్షంలో చర్చలకు ఆహ్వానం
- ఈరోజు (మంగళవారం) రాత్రి నుంచి త్రాగునీటి సరఫరాకు అంగీకరించిన ఉద్యోగులు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** పురుషోత్తమ పట్నం శ్రీ సత్యసాయి త్రాగునీరు యూనియన్ ఉద్యోగుల సమస్య పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక నివేదిక సమర్పించడం జరిగిందని, మీ సమస్య పై పూర్తి అవగాహనా ఉందని తప్పనిసరి గా పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ విషయమై సానుకూలంగా , వ్యక్తీగతంగా స్పందించినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ వర్కర్స్ యూనియన్ పురుషోత్తపట్నం ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కలక్టర్ సమావేశం నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్థానిక లాలా చెరువు జిల్లా ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద విలేఖరుల సమావేశంలో పురుషోత్తమ పట్నం శ్రీ సత్యసాయి త్రాగునీరు యూనియన్ ఉద్యోగ సంఘాల నాయకులు సమ్మె విరమణ ప్రకటన చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, మీ సమస్య పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సానుకూలత వ్యక్తం కావడం, ఒక నెల జీత భత్యాల చెల్లింపు కు అవసరమైన రూ.10 లక్షలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా విధానం ఎటువంటి ఆటంకం ప్రజలకి త్రాగునీరు సరఫరా ఇబ్బందులు లేకుండా చూడాలని కలక్టర్ కోరారు. స్థానిక సంస్థలతో విలీనం చేయడం వల్ల నిధుల కేటాయింపు సాధ్యం అవుతుందని తెలిపారు. ఆమేరకు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రభుత్వము మీ విషయంలో సానుకూలంగా స్పందించిన దృష్ట్యా సమ్మె విరమణ చేయవలసినదిగా కలక్టర్ ప్రశాంతి కోరారు.

–ఉద్యోగ సంఘాల నాయకులు స్పందన.. సమ్మె విరమణపై ప్రకటన: శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ వర్కర్స్ యూనియన్ పురుషోత్తపట్నం ఉద్యోగులు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వారి సూచనలు మేరకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా సమస్య పట్ల సానుకూలంగా స్పందించి, బుధవారం అమరావతిలో చర్చ లకి పిలిచిన నేపథ్యంలో బేషరతుగా సమ్మె విరమించడం జరుగుతోందని సంఘా నాయలుకు అధ్యక్షులు కట్టమూరి వీరబాబు, జనరల్ సెక్రటరీ ఉందుర్తి ఇస్సాక్ లు తెలియ చేశారు. ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ సూపరిండెంట్ ఇంజనీరు బీవిగిరి మరో దఫా దీక్ష శిబిరం వద్ద ఈ విషయాన్ని ప్రస్తావించి, సమ్మె విరమణ చేయవలసినదిగా మీ సమస్య పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వద్ద సమావేశంలో సమస్య పరిష్కారం దిశగా వెళ్లనున్నట్లు తెలిపారు.

---

# సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి

**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గొల్లపల్లి నరసింహమూర్తి అన్నారు. మంగళవారం ఏలేశ్వరం మండలం మర్రి వీడి గ్రామంలో నిర్మాణం చేపట్టనున్న గ్రామంలో ఆయన భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మారుమూల పల్లెటూరు లను సైతం అభివృద్ధి పదం వైపు నడిపించేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారన్నారు.



---

# ఆత్రేయపురం పూతరేకులు..కల్తీ బాబోయ్ కల్తీ

మొదటిపేజి తరువాయి

సరఫరాతో ఆత్రేయపురం పూతరేకుల బ్రాండ్ ఇమేజ్ తగ్గి చెడ్డ పేరు వస్తుందని పలు వురు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆహార భద్రతాధికారులు తూతూ మంత్రంగా దాడులు చేసి చేతులు దులుపుకోకుండా నిరంతరం పర్యవేక్షించి అంతర్జాతీయంగా ఆత్రేపురం పూతరేకులుకు ఉన్నా బ్రాండ్ ఇమేజ్ తగ్గకుండా చర్యలు తీసుకోవాలని పలువురు వ్యాపారులు కోరుతున్నారు.

---

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి





– సీఐడీ సీఐ జేమ్స్ రత్నప్రసాద్

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మహిళకు అపద వచ్చిన సమయంలో తమను తాము రక్షించుకునేందుకు ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటి గురించి తెలుసుకోవాలని సీఐడీ సీఐ జేమ్స్ రత్నప్రసాద్ అన్నారు. రావులపాలెంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సీఐడీ డీజీపీ రవిశంకర్ అయ్యర్ ఆదేశాల మేరకు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. సీఐడీ సీఐలు జేమ్స్, కె.ఎ.స్వామి, బి.వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసుత్త సమాజంలో మహిళలపై అత్యాచారాలు, కళాశాలల్లో యువతులపై రాగ్యింగ్, ప్రేమ పేరుతో మోసపోవడం ఎన్నో జరుగుతున్నాయన్నారు. మహిళల కోసం ప్రభుత్వాలు ఎన్నోచట్టాలను తీసుకుని వచ్చిందని, వాటి గురించి తెలుసుకోవడం ఎంతో మంచిదన్నారు. లైంగిన వేదింపులకు గురికావడం, మహిళలను బెదిరించడం ఎన్నో జరుగుతున్నాయని కొంత మంది భయపడి వాటిని బయట పెట్టకుండా మనసికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయాలన్నారు. ఆపద సమయంలో ఎవరిని సంప్రదించాలి రక్షణ కోసం చేయాల్సిన పనుల గురించి వివరించారు. మహిళలపై జరుగుతున్న దురాగతాల నివారణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. మహిళల భద్రత వారి కున్న హక్కులు, కొత్తగా వచ్చిన చట్టాలు, శిక్షల గురించి వివరించారు. నిత్యం ఏదో ఒక చోట సైబర్ నేరాల వలలో పడుతున్నారని, అపరిచిత వ్యక్తులు ఎవరు ఫోన్ చేసినా స్పందించవద్దన్నారు. ఎవరైనా ప్రభుత్వం, బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని వివరాలు తెలపాలని, ఓటీపీ అడిగినా సంబంధిత కార్యాలయాలు, బ్యాంకుల వద్దకు వెళ్లి తెలుసుకోవాలని ఫోన్లో ఎవరికీ ఓటీపీలు చెప్పవద్దన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ అధికారి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# భక్తులకు తాగునీరుకు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాలి

మొదటిపేజి తరువాయి

ప్రత్యేక డ్రైవ్‌లా చేపట్టి శుభ్రం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం పంపా రిజర్వాయర్ లోని స్నానాల ఘట్‌ను, పోలవరం లెఫ్ట్ కెనాల్ ఆక్వీడేట్ పనులను ఇరిగేషన్, పోలవరం కెనాల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీరు, రానున్న ఏప్రిల్, మే నెలల్లో జరిగే చక్రస్నానం స్వామివారి కళ్యాణం, శ్రీరామనవమి వంటి కార్యక్రమంలో నేపథ్యంలో పంప రిజర్వాయర్ల నీరు, పోలవరం కెనాల్ నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యదేవు దర్శనం నిమిత్తం దేవాలయానికి వచ్చే భక్తులకు అవసరమైన తాగునీరుకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రానున్న ఏప్రిల్, మే నెలల్లో జరిగే చక్రస్నానం స్వామివారి కళ్యాణం, శ్రీరామనవమి వంటి కార్యక్రమంలో నేపథ్యంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. పంపాలో నీటిలభ్యత, పోలవరం కెనాల్ కు నిర్మాణ పనులు జరుగుతున్నందున ఈ పనులకు ఎటువంటి ఆటంకం తలెత్తకుండా అధికారులతో చర్చించి రెండు మూడు రోజుల్లో తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.రామ కృష్ణ, వి.నూకరత్నం, ఇరిగేషన్ ఈఈ జి. శేషగిరిరావు, పోలవరం కెనాల్ ఈఈ డి. శ్రీనివా సులు శంఖవరం తహసీల్దార్ ఎ. తాతారావు, ఎంపీడీవో ఎస్ఎస్.శర్మ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ కె శ్రీదేవి, అన్నవరం గ్రామ సర్పంచ్ చెట్టిబత్తుల కుమార్ రాజా, విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, దేవస్థానం ఏఈలు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఈఈ తదితరులు పాల్గొన్నారు.

# కాలువ గట్ల నిర్మాణంలో ఆధునిక సాంకేతికత జోడింపు

మొదటిపేజి తరువాయి

అయ్యే ఖర్చులను ఇంజనీర్లు గణించడం జరిగిందని వీటి ఆధారంగా వచ్చే ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుండి మంజూరయ్యే రోడ్ల నిర్మాణాలలో అధునాతన సాంకేతిక తను ఖర్చును జోడిస్తూ రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదించాలని ఇంజనీర్లను ఆదేశించారు రహదారులు బలోపేతానికి కొబ్బరి ముడి సరుకు ఆధారంగా తయారయ్యే జియో టాక్స్ టైల్స్, జియో సింథటిక్, బీటీ మెటీరియల్ వెట్ మిక్స్ తదితర లేయర్లతో రహదారులు మన్నికను పెంచాలని, అదేవిధంగా ఏటి గట్లు, కాలువ గట్లు, మురుగు కాలువల గట్లపై ఉన్న రోడ్ల బలోపేతానికి గట్లు బలోపేతానికి ప్రామాణిక ధరలకు అదనంగా సాంకేతికత ఖర్చును జోడించి సుదీర్ఘ కాలంపాటు మన్నిక ఉండేలా ప్రతిపాదన సిద్ధం చేయాలని డ్రైనేజీ జలవనరుల ఇంజనీర్లను ఆదేశించారు. అదేవిధంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మెటీరియల్ గ్రాంటుతో నిర్మించే రోడ్లకు ఈయొక్క జియో టాక్స్ టైల్స్, జియో సింథటిక్ సాంకేతికతను జోడించేలా ప్రతిపాదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పథక సంచాలకులు ఎస్.మధుసూదన్, ఎల్‌డి ఎం.కేశవ వర్మ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీ.కే.పీ.ప్రసాద్, ఆర్‌అండ్‌బి ఎస్ఇ బి.రాము, డ్రైనేజీ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం.వి.వి.కిషోర్, పంచాయతీరాజ్ డిఈ మన్యం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులు పట్టుదలతో చదవాలి

మొదటిపేజి తరువాయి

వైద్యాధికారులు, వైద్య విద్యార్థులచే రక్తదాన ప్రతిజ్ఞ చేయించారు. సౌభాగ్య రక్త మిత్ర అభివృద్ధి చెంది ప్రజలకు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని తెలిపారు . సేవలు అందించాలని తెలిపారు. వైద్యవిద్యార్థులు మంచి మంచి వైద్యాధికారులగా తయారయ్యి ప్రజలకు సేవ చేయాలనిసూచించారు. స్పోర్ట్స్ వీక్‌లో క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మె డికల్ కాలేజ్, ప్రిన్సిపల్, అడిషనల్ డీఎంఈ డాక్టర్ బి.సౌభాగ్య లక్ష్మి, జిజి హెచ్ ప్రభుత్వ ఆస్పటల్ సూపరింటెండెంట్, డాక్టర్ ఎం.సూర్యప్రభ, వైస్ ప్రిన్సిపల్, కే. శివప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ కే సూర్యారావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వివి దుర్గా ప్రసాద్,ఆర్గనైజింగ్ టీం,డాక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టైగర్ ట్రియంఫ్-25 సైనిక విన్యాసాలకు సివిల్ సహకారాన్ని అందించాలి

**- వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను కోరిన జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ తీరంలోని నేవల్ ఎన్‌క్లేవ్‌లో వచ్చే ఏప్రియల్ 8 నుండి 13వ తేదీ వరకూ భారత్, అమెరికా వాయుసేనా దళాలు ఉమ్మడిగా నిర్వహించనున్న టైగర్ ట్రియంఫ్-25 సైనిక విన్యాసాల కొరకు అవసరమైన సివిల్ సహకారాన్ని అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను కోరారు.మంగళవారం మధ్యాహ్నం జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు అధ్యక్షతన ఆయన ఛాంబరులో ఏప్రియల్ 8 నుండి 13 వరకూ కాకినాడ తీరంలో సైనిక విన్యాసాల నిర్వహణపై సైనిక, సివిల్ అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సివిల్-మిలటరీ లైజాన్ అధికారి కమాండర్ వై.కె.కిషోర్ మాట్లాడుతూ భారత్, అమెరికా వాయుసేనల సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రియల్ 1 నుండి 13వ తేదీ వరకూ టైగర్ ట్రియంఫ్-25 పేరిట ఉమ్మడి సైనిక విన్యాసాలను విశాఖపట్నం, కాకినాడ తీరాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా ఏప్రియల్ 8 నుండి 13వ తేదీ వరకూ కాకినాడ తీరంలోని నేవల్ ఎన్‌క్లేవ్‌లో యాంఫీబియస్ విన్యాసాలు సముద్రంలోను, ఉపరితలంపైన జరుగుతాయని, ఈ కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు వివిధ ప్రభుత్వ శాఖలు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ మేరకు సైనికాధికారులు కోరిన అంశాలపై శాఖల వారిగా చేపట్టవలసిన చర్యలను డిఆర్ఓ వెంకట్రావు ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఏప్రియల్ 7వ తేదీ నాటికి విన్యాసాలు జరిగే కాంపింగ్ సైట్‌లో చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేయించాలని, అలాగే విన్యాసాలు జరిగే వారంరోజులు పారిశుధ్య నిర్వహణకు అవసరమైన సిబ్బంది, యంత్రాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్, పంచాయితీ అధికారులకు సూచించారు. అగ్నిమాపక శాఖ నీటితో నింపిన రెండు ఫైర్ టెండర్లను, సిబ్బందిని వారం రోజులు అందుబాటులో ఉంచాలని కోరారు. విన్యాసాలు జరిగే ప్రాంతంలో స్టేట్ హైవే బ్లాకింగ్, బారికేడింగ్, ట్రాఫిక్ మళ్లింపు, క్రౌడ్ నియంత్రణ అంశాలను పోలీస్ శాఖ చేపట్టాలన్నారు. అలాగే సైనిక అధికారులు, సిబ్బంది, సామాగ్రిని విశాఖపట్నం, కాకినాడల మధ్య సంచరించే రూట్లలో రోడ్ కాన్వాయ్ ఆపరేషన్స్ కు అవసరమైన సహకారాన్ని సైనిక అధికారులకు అందించాలన్నారు. సైనిక విన్యాసాలు దృష్ట్యా ప్రవేశ అనుమతి ఉండని నో పబ్లిక్ జోన్ ప్రాంతాల గురించి నేవల్ ఎన్ క్లేవ్ పరిసర గ్రామాల ప్రజలందరికీ సమాచారాన్ని పంచాయితీ కార్యదర్శుల ద్వారా తెలియజేయాలని డిపిఓ ను కోరారు. అలాగే సముద్రంలో విన్యాసాలు జరిగే ప్రాంతానికి సమీపంలోకి మత్స్యకారుల బోట్లు ప్రవేశించకుండా మత్స్య శాఖ, మెరైన్ పోలీస్ శాఖలు కట్టుదిట్టం చేయాలన్నారు. ప్రథమ చికిత్స అందించేందుకు కాకినాడలోని వివిధ ప్రయివేట్ ఆసుపత్రుల నుండి అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టింగ్ సిస్టమ్స్ కలిగిన అంబులెన్స్‌లను వారం రోజులు అందుబాటులో ఉంచాలని డిఎం హెచ్ఓను కోరారు. 11వ తేదీన ఉన్నత సైనిక అధికారులు విన్యాసాల సందర్శించనున్న 11వ తేదీన ఉదయం మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తారని, ఇందుకు అవసరమైన మీడియా సమన్వయం చేపట్టాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిని కోరారు. అంతర్జాతీయ సైనిక దళాల భాగస్వామ్యంతో భారత సైన్యం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న టైగర్ ట్రియంఫ్-25 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వంతో సహకరించాలని డిఆర్ఓ వెంకట్రావు కోరారు.ఈ సమావేశంలో సైనిక అధికారి టివివి ప్రసాద్, మైరైన్ పోలీస్ అధికారి రామ్మోహన్ రెడ్డి, రూరల్ సిఐ చైతన్య కృష్ణ, ఎంహెచ్ఓ డా.పృధ్వీ, మత్స్యశాఖ అధికారి అనూరాధ, కెఇపిఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, పంచాయితీ, ఇంటిలిజెన్స్,సమాచార శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం పట్ల హర్షం

**- వివి ప్యాట్ స్లిప్‌లు లెక్కించే విధానం అమలు చేయాలి**

**- పౌరసంక్షేమ సంఘం**

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఓటరు గుర్తింపుకు ఆధార్ కార్డును అనుసంధానం చేయాలని అనేక ఏళ్లుగా డిమాండ్ చేస్తున్న పౌర విజ్ఞప్తిని ఎన్నికల కమీషన్ నిర్వహణ చేపట్టేందుకు అంగీకరించడం పట్ల పౌర సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది. అదే రీతిగా చట్ట సభలు స్థానిక సంస్థల్లో ఇవిఎం మెషిన్ల పై ఎలక్ట్రానిక్ ఓటింగ్ ద్వారా జరిగే ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఆర్థిక డిపాజిట్ చేసి సవాల్ చేసే క్రమంలో వివి ప్యాట్ స్లిప్‌లు లెక్కించే విధానాన్ని ప్రవేశపెట్టాలని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు కోరారు. ఆధార్ కార్డు అనుసంధానం చేయడం వలన ఓటరు జాబితాలో దేశ వ్యాప్తంగా ఒక చోట మాత్రమే ఓటు నమోదు ఓటు హక్కు వినియోగం జరిగే అవకాశం ఏర్పడుతుం దన్నారు. డబుల్ ఎంట్రీలకు, దొంగ ఓట్ల నమోదుకు అవకాశం వుండదన్నారు. ఎన్నికల పోలింగ్‌లో వేలి ముద్రల గుర్తింపుతో దొంగ ఓట్లు వేసే అవకాశం తొలగుతుందన్నారు. ధనికులకు మాత్రమే చట్టసభల ప్రాతినిధ్యం ఎక్కువవుతున్న దేశంలో తగిన ఎన్నికల సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం వుందని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు సూచించారు.

# చదువుల తల్లులకు భరోసా



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరం 27వ వార్డ్‌కి చెందిన కాళ్ళ సాయి మంగాదేవి ఎమ్మెస్సీ, ఎంబిఏ మరియు గంగాధర్ తేజశ్రీ ఇద్దరూ కూడా ఒకరు గ్రాడ్యుయేట్ ఇంకొకరు ఇంకా విద్యను కొనసాగిస్తున్నారు. వీరు ఇద్దరూ కూడా పేద కుటుంబాలు అయినా ఐఎఎస్ అవ్వాలని సంకల్పంతో ఉన్నారు. వీరి పట్టుదలను చూసి ఉభయ గోదావరి ఎమ్మెల్సీ ఎలక్షన్ ముందు, పేరాబత్తుల రాజ శేఖరం, ఎలక్షన్ అనంతరం వీరి విద్య నైపుణ్యం పెంచుటకు భవిష్యత్తులో వీరికి ఎటువంటి సహాయం అందించాలో స్వయంగా వచ్చి తెలుసుకుంటాను అని మాట ఇవ్వడం జరిగింది. ఆ మాట ప్రకారం కాకినాడ నగరంలో స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర్ రావు తనయుడు వనమాడి మోహన్ వర్మని వెంటపెట్టుకుని తేజశ్రీ మరియు కాళ్ళ సాయి మంగాదేవి ఇంటికి వెళ్లి వారి పెద్దలతో మాట్లాడి వారికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# కె.బ్యూలాకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు కె.బ్యూలా సిద్ధాంత వ్యాసం "ఎన్ ఇండస్ట్రియల్ గ్యాస్ లీకేజ్ డిటెక్షన్ ఇన్ అండ్ అరౌండ్ విశాఖపట్నం, ఇండియా యూజింగ్ మెషిన్ లెర్నింగ్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అప్రోచస్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్‌ఈ) విభాగంలో లభించినది. కె.బ్యూలా తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని పైడా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్&టెక్నాలజీ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా. పి.వంశీకృష్ణరాజా మరియు విశాఖపట్నంలోని గాయత్రీ విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.పి.కృష్ణ సుబ్బారావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# జేసీని కలిసిన బిఎంఎస్ ప్రతినిధులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మంగళవారం ఉదయం భారతీయ మజ్దూర్ సంఘ ప్రతినిధులు తాళ్లూరి జగదీష్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాను ఆయన చాంబర్లో కలిశారు. దేశవ్యాప్తంగా బిఎంఎస్ ప్రతినిధులు దేశ ప్రధానికి వినతి పత్రం సమర్పించే భాగంగా, ఈ సందర్భంగా జెసికి వినతిపత్రం సమర్పిస్తూ, ఈపీఎస్ 95 పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థల విశ్రాంత ఉద్యోగులకు కార్మికులకు ఇచ్చే పెన్షన్ వెయ్యి రూపాయల నుండి 5000 రూపాయల వరకు పెంచవని కోరారు. దేశవ్యాప్తంగా ఇటువంటివారు సుమారు 78 లక్షల మంది ఉన్నారని వారికి పెన్షన్ పెంచడంతో పాటుగా డిఏ కూడా ఇవ్వాలని, ఆయుష్మాన్ భారత్ పథకం ఆరోగ్య కార్డులు అందించే విధముగా నిర్ణయం తీసుకోవాలని కోరుతూ, జిల్లా కలెక్టర్ ద్వారా దేశ ప్రధానికి వినతి పత్రం పంపించారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ ప్రతినిధులు పి.ఆర్.వి.రావు, బి.అప్పారావు, పి.వీరాంజనేయరావు, ప్రవీణ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాంప్లెక్స్‌లో జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛ భారత్






కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కాకినాడలోని ఆర్‌టిసి బస్ స్టేషన్ నందు భారీ పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా. జి.శ్యామ్‌కుమార్ అధ్యక్షతన చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ముందుగా యూనివర్శిటీ మెయిన్ గేట్ వద్ద ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్ ప్రారంభించగా యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ. ఎన్.మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ. జి.వి.ఎస్.ఆర్.దీక్షితులు, ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టరేట్ నుంచి సంజయ్ కుమార్‌లు విచ్చేశారు.ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ మరియు హైదరాబాద్‌లోని ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ డైరెక్టరేట్ మార్గదర్శకాల ప్రకారం ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ ఎం.రామకృష్ణ సహకారంతో కాకినాడలోని ఆర్‌టిసి బస్ స్టేషన్ వద్ద భారీ పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 200మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పరిశుభ్రతా కార్యక్రమంలో పాల్గొని చెత్తను సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె & యుసిఇకె ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.రమణాజీ, ఎంవిఎస్‌వి. కిరణ్మయి, డా.పి.వీరలక్ష్మి, బోధనేతర సిబ్బంది, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కాకినాడ ఆర్‌టిసి డిపో మేనేజర్ ధర్మారావు, ఆర్‌టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల లక్ష్యాలకు అనుగుణంగా రుణాల కల్పన జరగాలి



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** బ్యాంకు రుణంతో ముడిపడి ఉన్న సంక్షేమ పథకాల లక్ష్యాలకు అనుగుణంగా రుణాల కల్పనజరగాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ బ్యాంకర్లను కోరారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నాలుగవ త్రైమాస్కానికి సంబంధించి జిల్లా సంప్రదింపులు కమిటీ జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావే శాలు సంయుక్తంగా నిర్వహించారు. 2024- 25 సంవత్సరానికి జిల్లా వార్షిక ను ప్రణాళిక ఆమలులో భాగంగా సాధించిన ప్రగతి లక్ష్య సాదన పురోగతిపై సమీక్షించారు. కౌలు రైతులకు పంట రుణాలను తప్పనిసరిగా అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. రూ.10 కోట్ల లోపు నిర్మాణ వ్యయంతో నిర్మించే వంతెనలకు బ్యాంకు రుణం అందించేందుకు యోచన చేయాలని ఆ యొక్క రుణాన్ని టోల్ రూపంలో వసూల్ చేసి తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రాధాన్యత రంగాలకు ఎక్కువగా నిధులు కేటాయిస్తూ బ్యాంకుల వారీగా లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేస్తున్న ప్రాయోజిత పదకాలను సఫలీకృతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం వార్షిక రుణ ప్రణాళిక కింద డిసెంబరు 20 24 నాటిక పురోగతిని చూస్తే వ్యవసాయ రంగానికి సంబం ధించి 94.53 % లక్ష్యాన్ని సాధించినట్లు ఎంఎస్ఎంఈ నిర్దేశిత లక్ష్యసాధనలో 103. 91 శాతం సాధిం చినట్లు తెలిపారు ప్రాధాన్యతా రంగానికి సంబంధించి నిర్దేశిత లక్ష్యాలలో 97. 63 శాతాన్ని సాధించినట్లు తెలిపారు. మొత్తం నిర్దేశితే లక్ష్యాలలో 99. 69 శాత%శీ% రుణ లక్ష్యాల ను సాధిం చినట్లు తెలిపారు. వివిధ పథకాల కింద ప్రతిపా దించిన యూనిట్లకు సభ్యుల అనుమతితో ఆమోదించారు. జిల్లాలో కొబ్బరి ముడిసరుకు ఆధారత పరిశ్రమ స్థాపనకై ఇతోది కంగా రుణాలు వివిధ పథకాల ద్వారా కల్పించి కోనసీమ ప్రజానీకం జీవనో పాదులను మెరు గుపరిచే దిశగా అధికా రులు బ్యాంకర్లు పూర్తి సమన్వయం వహించా లన్నారు తీర ప్రాంత ఆవా సాలకు ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కొక్క ఆవాసానికి ఒక్కొక్క సూర్యఘర్ యూనిట్ యుపిఎస్‌తో ఏర్పాటు చేసేందుకు నాబార్డ్ ద్వారా ఏర్పాటుకు ప్రతిపాదించాలని సూచించారు. అదేవిధంగా యూనిట్ల ఏర్పాటుకు ఏపీ ట్రాన్స్కో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు దిశగా ప్రోత్స హించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రధాన మంత్రి ఉపాది కల్పన కార్యక్రమం, స్టాండప్ ఇండియా, ప్రదానమంత్రి ముద్రా యోజన, పీఎం స్వానిది, ఏపీ టిడ్కో పీఎంఏవై, రుణాల కల్పన ఆర్థిక అక్షరాస్యత పెంపుదల తదితరాలపైనా సమావేశంలో సమీక్షించారు. అర్హులైన వివిధ కార్పొరేషన్ల లబ్ధిదారులకు చేనేతలకు, మత్స్య కారులకు రుణాలు అందించి ఆర్థికంగా చేయూ తనివ్వాలని సూచించారు. అంతేకాకుండా ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసిందని జీవన నాణ్యత పెంచడానికి దేశ ఆర్థిక అభివృద్ధికి వెన్నెముకైన ఎంఎస్ఎంఈ లు మరిన్ని నెలకొల్పితే ఉపాధి, వ్యాపార అవకాశాలు సృష్టించి ఆర్థిక అభివృద్ధికి చేయూతనిస్తాయన్నారు. చివరిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంధుల కొరకు బ్రెయిలీ లిపితో రూపొందించిన ఆర్థిక అక్షరాస్యత పుస్తకాన్ని ఆవిష్కరించారు. తొలుతగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ కేశవ వర్మ డిసిసి, డిఎల్ఆర్సి సమావేశంకు సంబంధించిన గత సమావేశపు యూనిట్స్ పై తీసుకున్న చర్యలను అజెండా, వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ మేనేజర్ నవీన్ లీడ్ బ్యాంక్ కన్వీనర్ సాయి మనోహర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి.కేశవ వర్మ, డిఆర్డిఏ పిడి శివశంకర ప్రసాద్, వ్యవసాయ అధికారి బోసు బాబు, ట్రాన్స్కో ఎస్సీ ఎస్.రాజబాబు, సిడ్బి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన పాడా పీడి చైత్రి వర్షిణి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) పీడీ చైత్ర వర్షిణి మంగళవారం పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు మరియు పీ.ఆర్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. తొలుత ఆమె కుమారపురం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, మినీ గోకులం, కల్వర్టు పనులను, ఫక్రుద్దీన్ పాలెంలోని ఉపాధి కూలీలు చేస్తున్న పనులను, హార్టికల్చర్, బండ్ ప్లాంటేషన్, ట్యాంక్ డిసిల్టింగ్ పనులు, కంపోస్ట్ పీట్ తదితర పనులను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పీడీ చైత్ర వర్షిణి.. ఉపాధి హామీ పథకం కూలీలతో ముచ్చటించారు. అనంతరం ఆమె తాటిపర్తి గ్రామంలో జరుగుతున్న బి టీ రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు, అలాగే చెందుర్తి, వన్నెపూడి గ్రామాల్లో నిర్మాణంలో వున్న ఫార్మ్ పోండ్ పనులని పరిశీలించారు. ఈ పరిశీలనలో పీడీ వెంట ఏపీడీ పి.వశంతమాధవి, ఏపీవో లు, టెక్నికల్ అసిస్టెంట్లు, వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా నియంత్రణా కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతోంది

### -డిఈపివో - సిహెచ్ లావణ్య

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** నాటు సారా నిర్మూలనకై ప్రభుత్వం ఏర్పాటుచేసిన నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా మంగళవారం రాజమహేంద్రవరం రూరల్ మండలం వెంకటనగరం గ్రామము నందు అవగాహన సదస్సు కార్యక్రమం జిల్లా ఫోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సిహెచ్ లావణ్య ఆద్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సిహెచ్. లావణ్య మాట్లాడుతూ, నాటుసారా వినియోగం వల్ల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిం టుందని, సారాకు బానిసలు కాకుదని విజ్ఞప్తి చేశారు. నాటు సారా తయారు చెయ్యడం, వినియోగించడం కు సంబంధించి ఏబిసి కేటగిరి గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆమేరకు ఎక్కువ మొత్తంలో నాటు సారా తయారీ, వినియోగం ఉండడం వల్ల వెంకట నగరం గ్రామాన్ని ఏ కేటగిరి కింద గుర్తించినట్లు తెలిపారు. నాటు సారా త్రాగడం వల్ల జరిగే అనర్ధాలు గురించి అవగాహన కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు. నాటు సారా అమ్మకాలు తయారీ స్థావరాలు వివరములు తెలియచేయాలని, తెలిపిన వారి వివరములు గోప్యంగా



ఉంచబడతాయని తెలిపారు. కావున బాధ్యత కలిగిన పౌరులుగా వాటి వివరాలు తెలియ చేయడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు అసిస్టెంట్ కమిషనర్ ఎమ్.శివప్రసాద్, రాజమహేం ద్రవరం నార్త్ ఇన్స్పెక్టర్ ఆర్.త్రినాధ్,సబ్ ఇన్స్పెక్టర్‌లు,సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా పోలీస్,పంచాయతీ,హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ కళాశాలలను సందర్శించిన వీసీ



రాజానగరం, మేజర్ న్యూస్ : ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలను వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ సందర్శించారు. కళాశాలలోని ప్రిన్సిపాల్ కార్యాలయంలో హాజరు పట్టికను సందర్శించి అధ్యాపకులంతా సమయానికి హాజరు కావాలని తెలియజేశారు. కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, కాలేజ్ ఆఫ్ ఫాన్స్ అండ్ టెక్నాలజీలో ఏఏ కోర్సులు నడుస్తున్నాయి, వాటి పరిస్థితులను ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి విజయనిర్మలను అడిగి తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయంలో భవనాల కొరత కారణంగా కొన్ని క్లాసులు షిఫ్ట్ విధానంలో నడుస్తున్నాయని తెలియజేశారు. అధ్యాపకులతో వీసీ సమావేశమై విద్యాపరమైన పరిశోధనాపరమైన పలు అంశాలపై చర్చించారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులంతా పరిశోధనలపై దృష్టి సారించాలని అన్నారు. అన్ని విభాగాలు సదస్సులు నిర్వహిస్తూ పరిశోధనా పత్రాలు రాస్తూ విద్యపరంగా ముందుకు సాగాలన్నారు. యూనివర్సిటీకి ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ సాధించేదిగా అడుగులు వేద్దాం అన్నారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారమే పరీక్షలు జరుగుతాయని దానికి తగినట్టుగా అధ్యాపకులు పాఠాలు పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని చెప్పారు. కాలేజ్ ప్రాంగణం అంతా పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థుల సహకారంతో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అందరూ ఐడి కార్డులు ధరించాలని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు ఎన్.ఎస్.ఎస్. వంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్ళికానుక చెక్కులు అందజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన గంగిరెడ్ల హరికృష్ణకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు43,603 కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన గుద్దాటి చక్రమ్మకు36250 రూపాయలు వారి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ప్రభుత్వం వారు అందజేసిన చెక్కులను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతు నవీన్ చేతుల మీదుగా అందజేశారు.

జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పేదింటి ఆడబిడ్డకు అందజేస్తున్న పెళ్ళికానుక గండేపల్లి మండలం నీలాద్రి రావు పేటకు చెందిన పొన్నాడ చంద్రకళ దుర్గాప్రసాద్ దంపతులకు, జగ్గంపేట గ్రామానికి చెందిన మణిపావని శివరామకృష్ణ దంపతులకు 20,000 రూపాయలు చొప్పున రెండు జంటలకు అందజేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, రేఖ బుల్లి రాజు, కుంచే రామకృష్ణ, పాఠం శెట్టి రవి, బోదిరెడ్ల సుబ్బారావు, నంది బాలకృష్ణ, కరణం బోరయ్య, బొడ్డేటి సుమన్, నాండ్ల చిరంజీవి, మేడిశెట్టి నారాయణరావు, గద్దె మారుతి తదితరులు పాల్గొన్నారు.

# కనీస పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈపీఎఫ్ కార్యాలయాన్ని ముట్టడి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ఉన్న 75 లక్షల మంది ఈపీఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్రూ రూ.9000లు డిఏతో కలిపి మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కాకినాడ ఈపీఎఫ్ఓ కార్యాలయాన్ని పెద్ద ఎత్తున ముట్టడించడం జరిగింది. మంగళవారం ఆల్ ఇండియా కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఈపీఎఫ్ పెన్షనర్స్ ఆర్గనైజేషన్స్ పిలుపుమేరకు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కే.రమణమూర్తి అధ్యక్షతన కాకినాడ ఈపీఎఫ్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి ఈపీఎఫ్ పెన్షనర్లు పెద్ద ఎత్తున పిఎఫ్ కార్యాలయాన్ని ముట్టడించి కనీస పెన్షన్ మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, హైయ్యర్ పెన్షన్ అందరికీ అమలు చేయాలని రైల్వేలో సీనియర్ సిటిజనులకు రాయితీలు పునరుద్ధరించాలని డిమాండ్ చేయడం జరిగింది. మొదటగా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్తిరాజు ప్రారంభిస్తూ కేంద్ర ప్రభుత్వం గడిచిన 13 సంవత్సరాలుగా ఈపీఎఫ్ పెన్షనర్ల పట్ల చాలా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుంది అన్నారు 36 లక్షల మంది పెన్షనర్లు కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు పొంద లేనటువంటి పరిస్థితులు దేశంలో ఉన్నాయన్నారు. అదేవిధంగా ఈపీఎఫ్ వద్ద ఎనిమిది లక్షల 88వేల కోట్ల రూపాయలు కార్పస్ ఫండ్ ఉందని, దానిమీద ప్రతి సంవత్సరం కూడా 52,000 కోట్ల రూపాయలు వడ్డీ రూపంలో వస్తుందని అన్నారు. కేవలం 14వేలకోట్ల రూపాయలు మాత్రమే పెన్షన్లు రూపంలో చెల్లిస్తున్నారన్నారు. మిగిలిన 34 వేల కోట్ల రూపాయలు తిరిగి కార్పస్ఫండుకి జమ కాబడుతుందన్నారు. కేంద్రం ఒకపక్క కార్పొరేట్లకు రాయితీలను ప్రకటించి బ్యాంకు రుణాలను వేల కోట్ల రూపాయలు రద్దు చేస్తూన్నది. మరొక పక్క ఈపీఎఫ్ పెన్షనర్లు కనీస పెన్షన్ మంజూరు చేయమంటే నిధులు ఏమి పేరుతో కుంటి సాకులు చెబుతుందని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కర్రీ బాబురావు మాట్లాడుతూ ఈపీఎఫ్ పెన్షనర్లు దేశంలో అత్యంత దుర్భరమైన పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పెన్షన్ మంజూరు7 చేయాలని కోరారు. జిల్లా నాయకులు యుఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ హయ్యర్ పెన్షన్ అందరికీ ఎటువంటి తగ్గింపు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు రాందాస్ మాట్లాడుతూ ఈపీఎఫ్ పెన్షనర్లకు ఉచితంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని రైలు ప్రయాణాల్లో సీనియర్ సిటిజనులకు రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట నుండి 40 మంది కాకినాడ నుండి 40 మంది మొత్తం 80 మంది పెన్షనర్లు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని తమ నిరసనని తెలియజేశారు. అనంతరం అసిస్టెంట్ పిఎఫ్ కమిషనర్ ఎం.రామారావుకి విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఏలూరు త్రిమూర్తులు, సిహెచ్ వెంకటరమణ, రాందాస్, సత్యనారాయణ, జార్జ్ బర్నబస్, మోహన మురళి, గొర్తి రామకృష్ణ, మోకా రామకృష్ణ మరియు కోరమండల్ యూనియన్ నుంచి పదిమంది మొదలైనవారు పాల్గొన్నారు.

# వెలుగు కార్యాలయం ముందు డ్వాక్రా మహిళలు ఆందోళన

**– తమ ప్రమేయం లేకుండా ఖాతాలో సొమ్ములు జమ చేసి తిరిగి బ్యాంకు వారే తీసుకున్నారంటూ ఆవేదన**






**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని వట్టిగడ్డ గ్రామానికి చెందిన 100 మంది డ్వాక్రా సంఘాల సభ్యులు మంగళవారం రాజవొమ్మంగి వెలుగు కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. గ్రామానికి చెందిరాజవొమ్మంగి యూనియన్ బ్యాంకు లో 33 డ్వాక్రా సంఘాలు ఉండగా వాటిలో 15 డ్వాక్రా సంఘాలలో సంఘ సభ్యులు అనుమతులు, ఎటువంటి సమాచారం లేకుండా డ్వాక్రా రుణాలు మంజూరు చేసి బ్యాంకు ఖాతాలో జమ చేసి తిరిగి బ్యాంకు వారే తీసుకున్నారంటూ వట్టిగడ్డగ్రామానికి చెందిన కావేరి, సంధ్య, వనిత, దివ్య, ప్రియదర్శిని, రమ్య, సాయి తదితర గ్రూపులకు చెందిన సుమారు వందమంది డ్వాక్రా మహిళలు ఆందోళన చేపట్టారు.

కాగా తమకు రుణాలు మంజూరైనట్లు గాని డబ్బులు వేసినట్టుగాని తీసినట్లు గాని ఎటువంటి విషయాలు తెలియదని మాకు తెలియకుండా బ్యాంకులో లావాదేవీలు ఎలా జరిగాయంటూ ఏపిఎం రామాంజనేయులు, ఎంఎంఎస్ ప్రతినిధిలను నిలదీశారు.

ఈ మేరకు వెలుగు అధికారులుస్పందించి బుధవారం వట్టిగడ్డ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకుని చర్యలు చేపడతామని డ్వాక్రా మహిళలకు వివరించడంతో ఆందోళన విరమించారు.

# ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల మధ్య చిచ్చు రేపుతున్న ఎమ్మెల్యే

## - మాల మహానాడు నాయకులు




**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** విస్తరణ శిక్షణ కేంద్రంలో భోజనం, ఫలహారం సరఫరాకు సంబంధించి ఈటిసి శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ వేణు గోపాల్ టెండర్లు పిలవడం జరిగగా మంగళవారం మధ్యాహ్నం 1.00గం వరకు టెండర్ లు స్వీకరించారు. ఇందులో నలుగురు అభ్యర్థులు టెండర్లు వేసి యున్నారు అయితే ఈ యొక్క టెండర్లు తిరిగి మంగళవారం మధ్యాహ్నం 3.00 గం ఓపెన్ చేసి ఎవరికి టెండర్ ఖరారు చేయవలసి ఉండగా టెండర్లు నిలుపుదల చేయాలని ఈటిసి అధికారులకు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయాల చిన రాజప్ప ఆదేశాలు ఇచ్చినట్లు మాల మహ నాడు జాతీయ ప్రధాన కార్యదర్శి లింగం శివ ప్రసాద్ ,కౌన్సిలర్ నేతల హరిబాబు,నేతల శ్రీనివాసరావు ఆరోపించారు.

ఈ మేరకు ఈటిసి కేంద్రం వద్ద దళిత నాయకులు మంగళవారం నిరసన తెలిపారు., ఒకే సామాజిక వర్గానికి చెందిన ఒకే చోట నివసిస్తున్న వ్యక్తుల మధ్య ఇలాంటి దుర్మార్గపు రాజకీయాలు చేయడం రాజప్ప గార్కి సరికాదని దీని కారణంగా దళితుల మధ్య విభేదాలు చెలరేగి ఒకర్ని ఒకరు చంపుకోవడం వంటి హత్య రాజకీయాలు ప్రేరిపించినట్లు అవుతుందని దీనికి ఉదా. వేట్లపాలెం సంఘటన మనం ఇంకా మరవలేదన్నారు. ఇలాంటివి మానుకోవాలని ఎమ్మెల్యే ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలమహ నాడు జాతీయ ప్రధాన కార్యదర్శి లింగం శివ ప్రసాద్ ,కౌన్సిలర్ నేతల హరిబాబు,నేతల శ్రీనివాసరావు, బాధితుడు కుక్కల అప్పారావు,బిపెల్లి అశోక్ (పండు,) దళిత యూవ నాయకులు తేజ,పిట్టా దానియేలు,రొట్టా శ్రీనివాస రావు,దువ్వా శివ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో లోకాల్ బాడీ ఎలెక్షన్‌కి బీజేపి పార్టీని బలోపేతం చెయ్యాలని పిలుపు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట అసెంబ్లీ నియోజక వర్గంలో గల జగ్గంపేట మండలం ,గండేపల్లి మండలం మరియు గోకవరం మండలాల సమావేశం జగ్గంపేట నియోజకవర్గ కన్వీనర్ సాహితీ వర్మ జగ్గంపేట టౌన్ హల్ నందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అధితిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మండలాల్లో ఉన్న ప్రతి బూత్ కమిటీ 100 శాతం పూర్తి చేసి అదే విధంగా రాబోయే రోజుల్లో లోకాల్ బాడీ ఎలెక్షన్ కి పార్టీ బలోపేతం చెయ్యాలి అదే విధంగా శక్తికేంద్ర ప్రముఖులు మరియు మండల కమిటీల్లో పూర్తి చెయ్యాలి అని దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శులు మట్టా మంగరాజు, గండి కొండలరావు (నాని), డివిఎన్ రాజు గారు, కాకినాడ జిల్లా ఉపాధ్యక్షురాలు కామినేని జయశ్రీ, చోడిశెట్టి రమేష్ బాబు, జగ్గంపేట అసెంబ్లీ కో కన్వీనర్ కోన వెంకట సురేష్, జగ్గంపేట మండల అధ్యక్షుడు పల్లా రాము, గండేపల్లి మండల అధ్యక్షుడు తోరాటి వెంకన్న, గోకవరం మండల అధ్యక్షుడు ఇనకోటి బాపన దొర తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఓటర్ల జాబితా -పిడి



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గ ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2025ను పారదర్శకంగా నిర్వహించడంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తోడ్పాటునందించాలని కాకినాడ జిల్లా హౌసింగ్ పీడీ, జగ్గంపేట నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజి స్ట్రేషన్ అధికారి ఎన్.వి.వి సత్యనారాయణ కోరారు. మంగళవారం జగ్గంపేట తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులు,తహశీల్దార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రక్షాళన,భావితరం ఓటర్లను చేర్పించుట, మర ణించిన ఓటర్లను గుర్తించుట,పోలింగ్ కేంద్రాల మార్పులు, ఓటర్ల పేరులు సవరణలువం టివి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల జాబితా సవరణను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జగ్గంపేట తాసిల్దార్ జేవియర్ రమేష్, గండేపల్లి తాసిల్దార్ శ్రీనివాస్, కిర్లంపూడి తాసిల్దార్ చిరంజీవి, గోకవరం తాసిల్దార్ ఎం సాయి ప్రసాద్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 23న మండల పరిషత్ సమావేశం



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురంమండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 23వ తేదీన ఆదివారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్తు సమావేశ పు హాలు నందు ఎంపీపీ పెంకే సత్యవతి అధ్య క్షతన నిర్వహించబడు ను,అని ఎంపీడీవో డి.శ్రీలలిత ఒక ప్రకటన భాగంగా తెలిపారు. ఈసమావేశంలో వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు పాల్గొననున్నారని కావున మండలలోని వివిధి శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు.

# అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు..

## – ఏలేశ్వరం జువెలరీ షాప్ చోరీ సొత్తు రికవరీ



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం ప్రధాన రహదారిలో సిద్దనార్ జువెలరీ షాప్‌లో గత నెల9 అర్ధరాత్రి జరిగిన దోపిడీ కేసులో నిందితులను అదుపులో తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ వెల్లడించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల తొమ్మిదో తేదీన చోరీకి సంబంధించి పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వర రావు తమ సిబ్బందితో వాహన తనిఖీల్లో భాగంగా మంగళవారం ఏలేశ్వరం ఎర్రవరం ప్రధాన రహదారిలో రాధాస్వామి బిల్డింగ్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా వివిధ కేసుల్లో నేరస్థులైన కారణం కుమార్, గుమ్మల వెంకటసుబ్బయ్య అనే వ్యక్తులు అనుమానాస్పద పరిస్థితిలో గుర్తించి వారిని అదుపులో తీసుకుని ప్రశ్నించగా వారు చేసిన నేరాలను ఒప్పుకున్నారని చెప్పారు. చోరీలకు పాల్పడిన వారి వివరాలు ఎలా ఉన్నాయి. కారణం కుమార్ పై గతంలో 30 వరకు దొంగతనం కేసులు ఉండగా గుమ్మల వెంకటసుబ్బయ్య ఎర్రచందనం, 10దొంగతనం కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడు. 14 సంవత్సరాలు జైలు శిక్ష పడగా అప్పిలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చాడన్నారు. కడప జైల్లో వీరిద్దరూ వేరువేరు కేసుల్లో రిమాండ్ ఖైదీలుగా ఉండగా వీరిద్దరి మధ్య మిత్రులతో ఏర్పడింది అన్నారు.అప్పటినుంచి వీరిద్దరూ కలిసి అనేక నేరాలకు పాల్పడుతూ 20 24 లో సిద్దవటం పోలీస్ స్టేషన్ పరిధిలోదొంగతనం కేసులో వీరిద్దరూ జైల్లో ఉండి డిసెంబర్ నెలలో విడుదలయ్యారన్నారు. అప్పటినుంచి వీరిద్దరూ కలిసి నాలుగు బంగారు షాపుల్లో దొంగతనం చేసినట్లు ఎస్పీ చెప్పారు. అనంతపురం, కాకినాడ జిల్లాల్లో పలు నేరాలకు పాల్పడినట్లు ఆయన చెప్పారు. వీరిద్దరూ కలిసి జనవరి 19 రాత్రి నక్కపల్లిలో ఒక ఇంట్లో దొంగతనం చేసి నక్కపల్లి నుంచి తుని వచ్చి, రైల్వే స్టేషన్‌లో పార్క్‌చేసి ఉన్న బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ దొంగతనం చేశారన్నారు. అలాగే ఏలేశ్వరం జువెలరీ షాపులో నగలు దొంగిలించి అనంతరం ఆత్మకూరు కోర్టు వాయిదాకి వెళ్లి జేఆర్ పేటలో ఒక ఇంట్లో దొంగతనం చేసినట్టు విచారణలో తేలింది అన్నారు. చోరీ సొత్తు రికవరీ చేసేందుకు కృషిచేసిన పోలీసు అధికారులను ఈ సందర్భంగా అభినందించారు. చోరీకి పాల్పడిన వారి వద్ద నుంచి బంగారం వెండి వస్తువులను రికార్డు చేసినట్లు పాతికే సమావేశంలో వెల్లడించారు. చోరీకి పాల్పడిన వారిద్దరినీ కోర్టులో హాజరు పడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, బి సూర్య అప్పారావు, ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వరరావు, అన్నవరం ఎస్సై జి హరిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలను కాలువలోకి పడవేసి పారిపోయిన తండ్రి





**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం మండలం నెలపర్తిపాడులో దారుణం జరిగింది. గణపతినగర్ లాకుల వద్ద తండ్రి పిల్లి రాజు తన ఇద్దరు పిల్లల్ని కాలువలో పడవేసి పరారయ్యాడు. ఆ ఇద్దరిలో పదేళ్ల బాబు కాలువలో ఈత కొట్టుకుని ప్రాణాలతో బయటపడగా, ఆరేళ్ళ పాప మృతదేహం కాలువలో లభ్యమైంది. రాయవరం మండలం వెంటూరు గ్రామానికి చెందిన పిల్లి రాజు తన కుమారుడు పిల్లి సందీప్, కుమార్తె పిల్లి కారుణ్యలను స్కూటీపై తీసుకుని వచ్చి గణపతినగర్ లాకుల వద్ద కాలువలో నెట్టేసి నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు నేపథ్యంలో పిల్లి రాజు ఈ ఘటనకు పాల్పడినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ద్రాక్షారామ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. పిల్లి రాజు ఆచూకీ కోసం గాలిస్తున్నారు. పిల్లి రాజు చనిపోయాడా లేదా పిల్లలు ఇద్దర్ని కాలువ లో పడేసి పరారయ్యాడా అనే కోణంలో ఆరా తీస్తున్నారు.

# నేడే పిఠాపురం జిజిహెచ్‌లో చేయూత అన్నదాన పథకం

కాకినాడ,మేజర్‌న్యూస్ : శ్రీమతి డొక్కా సీతమ్మ స్పూర్తితో ఆదిత్య విద్యాసంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి, రాజ్యలక్ష్మి దంపతుల సహకారంతో గత నాలుగు సంవత్సరాలుగా కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వద్ద రోగుల సహాయ కులకు నిచ్చెనగన పథకాన్ని నిర్వహిస్తున్నామని చేయూత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం.రవి కుమార్ తెలిపారు. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బుధవారం 19వ తారీకు మధ్యాహ్నం 12 గంటలకు చేయూత సంస్థ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ఆహారాన్ని అందించదలిచామని వివరించారు. చేయూత పిఠాపురం విభాగ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఏ విధమైన లోటుపాట్లు లేకుండా నిర్వహించదల్చామని వివరించారు.




## చింతూరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాకతో ఊపిరి పీల్చుకున్న నిర్వాసితులు



**కూనవరం, మేజర్ న్యూస్ :** విలీన మండలాల నిర్వాసితుల పిడిఎఫ్ లో లేని పేర్లు సుమారు 3000 పైగా ఉన్నట్లు తెలుస్తోంది పిడిఎఫ్ లో పేర్లు లేని నిర్వాసితులు గత పది రోజులుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వివిధ మండలాల్లో ఆ మండల పరిస్థితులను బట్టి నిర్వాసితులు వివిధ రకాలుగా పోరాటాలు అఖిలపక్ష కమిటీలు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుంది కొంతమంది అధికారులు అతి ఉత్సాహంతో నిర్వాసితుల పేర్లు తగ్గించాలని ఆనాటి వాలంటీర్ వ్యవస్థను ఉపయోగించుకొని ఎవరైనా పెళ్లికి వెళ్లి ఆస్పత్రులకు వరదల కోసం వేరే ప్రాంతాల్లో తలదాచుకున్న వారు లేరని వాలంటీర్లు రిమార్కులు పెట్టడం జరిగింది దాంతో ఇటీవల పిడిఎఫ్ లిస్టు విడుదల చేయటంతో కూనవరం గ్రామంలో 250 కి పైగా పేర్లు పెండింగ్లో పెట్టడం జరిగింది. ఏ అధికారిని అడిగిన మాకేం తెలీదు. పైనుంచి వచ్చిన ఆదేశాల మేరకే మేము పని చేస్తున్నాం అని జవాబు చెప్పి నిర్వాసితులను భయభ్రాంతులకు గురి చేశారు నిర్వాసితులలో అనేకమంది మహిళలు కన్నీటి పర్యంతమై లబోదిబోమని కార్యాలయ చుట్టూ తిరుగుతున్నారు వాలంటీర్లకు ఉన్న అర్హత ఏమిటి? వాళ్లు రిమార్కు పెడితే పై అధికారులు ఆర్ అండ్ ఆర్ లిస్టు పెట్టరా అని నిర్వాసితులు వాపోతున్నారు ఒక వాలంటీర్ ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థిని వయసు 14 సంవత్సరాలుగా నమోదు చేయటం కొంతమందికి వాలంటీర్లు నిర్వాసితుల్లో కొందరిని సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా నమోదు చేయటం ఈ అభ్యంతరాల మధ్యన కూనవరం గ్రామంలో 300 పైగా నిర్వాసితులు పేర్లు నమోదు కాలేదు ఈ విషయాన్ని స్థానికులు చింతూరు ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకువెళ్లడంతో చింతూరు ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ వీఆర్ పురం మండలం రేకపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో వద్ద దరఖాస్తు సేకరించి ప్రతి దరఖాస్తు గారి యొక్క ఆధార్ కార్డు ద్వారా అర్హుడా కాదా అనేది నిర్ధారించి నిర్వాసితులకు వివరించారు దానితో నిర్వాసితులు ఊపిరి పీల్చుకున్నారు ఏది ఏమైనా అధికారులు వాలంటీర్ పరిగణలోకి తీసుకోకుండా స్వయంగా విచారణ జరిపితే బాగుండేది ఆధార్ కార్డు నుండి రేషన్ కార్డ్ ఐడి స్టడీ సర్టిఫికెట్లు ఉన్న విద్యార్థులను పరిధిలో తీసుకొని అందరికీ న్యాయం చేసే విధంగా ప్రాజెక్టు అధికారి కృషి చేయాలని నిర్వాసితులు కోరుతున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## – సేవలందించిన రాజేశ్వరి రామకృష్ణన్ నిడదవోలు లయన్స్ కంటి ఆసుపత్రి




**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాజేశ్వరి రామకృష్ణన్ లైన్స్ కంటి ఆసుపత్రి నిడదవోలు వారిచే హెల్ప్‌ఏజ్ ఇండియా వారి సౌజన్యంతో తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో మార్చి 18వ తేదీ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పాస్ట్ డిస్టిక్ గవర్నర్ మాదిరెడ్డి బాబుజీరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరవలి మండలం లైన్స్ క్లబ్ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడినారు. ప్రముఖ పారిశ్రామికవేత్త వంక రవీంద్రనాథ్ చే ప్రారంభించబడ్డ పెరవలి మండలం లైన్స్ క్లబ్ గత 14 సంవత్సరాలుగా పెరవలి మండలంలోని 18 గ్రామాలలోని ప్రజలకు వివిధ ఉచిత సేవ కార్యక్రమాలను అందించినారనీ ముఖ్యముగా డయాబెటిక్ క్యాంప్స్, ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఉచిత దంత వైద్య శిబిరాలు, స్కూల్ చిల్డ్రన్ స్క్రీనింగ్ క్యాంప్స్, గ్రామాలలోని వివిధ గవర్నమెంట్ హాస్పిటల్స్ కు ఫర్నిచర్ బహుకరించినారని మరియు జిల్లా క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ అన్నియు సక్రమంగా నిర్వహిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారనీ పేర్కొన్నారు. పెరవలి మండలం లైన్స్ క్లబ్బు సభ్యులను ఆయన అభినందించినారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో 62 మంది సేవలు పొందారని 12 మందికి కళ్ళజోళ్ళు అవసరము అని గుర్తించారని, పదిమందిని కంటి ఆపరేషన్లకు అర్హులు అని గుర్తించి వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయు నిమిత్తం తీసుకు వెళ్ళుటకు హాస్పటల్ వారు ప్రత్యేకమైన వ్యాన్ ఏర్పాటు చేసినారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించి తిరిగి వారిని క్షేమంగా వారి ఇళ్లకు చేరుస్తామని శిబిరం నిర్వాహకులు అన్నారు. ఈ ఉచిత కంటి వైద్యశిబిరమును బోళ్ళ మంగారావు మరియు సలాది ఉదయ భాస్కరరావులు ఆర్థిక సహాయంతో నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు వారికి లైన్స్ క్లబ్ తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పెరవలి మండలంలైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లైన్ కోలా సీతయ్య నాయుడు, సెక్రటరీ బి రాజు, ముక్కామల మాజీ సర్పంచి లైన్ అరిగెల అరుణ కుమారి,క్లబ్ డైరెక్టర్స్ ఏడిద వీర వెంకట సత్యనారాయణ, సలాది ఉదయభా స్కరరావు,బృందావనం కృష్ణారావు, హెల్ప్ ఏజ్ ఇండియా క్యాంప్ ఆర్గనైజర్. సిహెచ్ శ్రీనివాసరావు,పి చంద్రశేఖర్ మరియు స్టాప్ జి. విజయరాజు విచ్చేసి క్యాంపును విజయవంతంగా నిర్వహించారు.

# మహారాష్ట్రలో జరిగే ఎఐకెఎంఎస్ జాతీయ 3వ మహాసభలు జయప్రదం చేయండి

**– రైతు కూలి సంఘం కార్యదర్శి కుంజా దులయ్య**



**చింతూరు,మేజర్‌న్యూస్ :** అఖిలభారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) జాతీయ 3వ మహాసభలు మార్చి 21,22,23 తేదీల్లో మహారాష్ట్ర నాందేడ్‌లో జరగబోతున్నాయని, ఈ సభలను వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, కూలీ హాజరై జయప్రదం చేయాలని ఎఐకెఎంఎస్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి కె.దులయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం మాక్స్-ఏంగిల్స్ భవన్‌లో ఎఐకెఎంఎస్ జాతీయ మహాసభలు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం కార్పొరేట్ దిగ్గజం ఎలాన్ మాస్క్‌కు సేవ చేస్తున్నట్లు మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు దాసోహం చేస్తుందని విమర్శించారు. 2020 సంవత్సరంలో మూడు నల్ల చట్టాలను వ్యవసాయ రంగంలో తీసుకొచ్చి కార్పొరేట్లకి అప్పగించడానికి ప్రయత్నిస్తే లక్షలాది మంది రైతాంగం ఢిల్లీని చుట్టుముట్టి 16 నెలలపాటు ఉద్యమించి 750 మంది రైతులు అమరులైనారు అన్నారు. మహోన్నత పోరాటం ఫలితంగా మోడీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకుంది అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత డిజిటల్ అగ్రిమిషన్, నూతన అగ్రికల్చర్ విధానాల పేరుతో దొడ్డిదారిన వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేస్తున్నారన్నారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 2.51 శాతం మాత్రమే కేటాయించారని రైతాంగ సబ్సిడీలకు కోత విధించారని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 9 నెలలు గడిచినా అన్నదాత సుఖీభవ పథకం కింద ఇచ్చే 20 వేలు ఇవ్వకుండా రైతాంగాన్ని కౌలు రైతులను మోసం చేస్తున్నారు. సోమనాథ్ కమిషన్ సిపార్సుల ప్రకారం కనీసం మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ, నక్సబరి, శ్రీకాకుళం గోదావరిలో, ప్రతిఘటన పోరాటాల స్ఫూర్తితో దున్నేవానికి భూమికై పోరాడాలని అన్నారు. సీలింగ్, బంజరు, మిగులు భూములు, ఫారెస్ట్ భూములను దళితులకు ఆదివాసీలకు, ప్రజానీకానికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనసూయ, ఎఐకెఎంఎస్ నాయకుడు బాలు రెడ్డి, పివైఎల్ నాయకుడు మురళి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజమండ్రి కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్, పిఓడబ్ల్యు నాయకులు చిలకమ్మ, రాజేశ్వరి, లక్ష్మి, రామపచోడవరం నాయకుడు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ స్తంభాలు తొలగించకుండానే సామర్లకోట

**–పిఠాపురం రోడ్డు విస్తరణ పనులు**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట – పిఠాపురం రోడ్డు విస్తరణ మరియు నిర్మాణపు పనులు శరవేగంగా జరుగుతున్నాయి.అయితే రోడ్డు విస్తరణ చేస్తున్న నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు తొలగించకుండానే పనులు చేపట్టడంతో పలువురు ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత 5 సంవత్సరాలుగా గుంతలు రొడ్డుతో అవస్థలు పడుతున్న వాహనదారులు,పలువురు ప్రయాణికులు కలను నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ప్రస్తుతం శరవేగంగా రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నప్పటికీ రోడ్డు విస్తరణకు అవరోధంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకుండా ఆర్ అండ్ బి అధికారులు పనులను నిర్వహిస్తున్నారు.సుమారు 15 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ మరియు నిర్మాణపు పనులు చేపట్టినా, అవరోధంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించక పోవడానికి అధికారుల సమన్వయ లోపం కారణంగా కనిపిస్తుంది.విద్యుత్ స్తంభాలు వుండగానే కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి వెళ్ళిపోతే వాహనదారులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం లేకపోలేదు. ముందే స్తంభాలను తొలగించి పనులు చేపడితే సమస్యలు ఎదురుకావని పలువురు ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికే సదరు కాంట్రాక్టర్ రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాలను యధావిధిగా ఉంచి కంకర వేసే పనులను చేపట్టారు.సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి అవరోధంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# భూముల క్రమబద్ధీకరణకు ఈ నెల 22 లోగా దరఖాస్తు చేసుకోవాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు ఈనెల 22లోగా సంబంధిత తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో వివరించారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామన్నారు. క్రమబద్ధీకరణకు మేరకు లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ వివరించారు. తమ పూర్తి వివరాలను నిర్దేశించిన ధృవీకరణ పత్రాలతో సంబంధిత తాసిల్దార్ కార్యాలయాల్లో ఈ నెల 22 లోపల దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. 2019 అక్టోబరు 15ను ప్రమాణిక తేదీగా తీసుకుని ఆ తేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తామన్నారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలిపారు. దారిద్రరేఖకు దిగువను ఉండి 151 నుండి 300 గజాల లోపు అక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలి. దారిద్రరేఖకు ఎగువన ఉన్నవారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. 300 నుండి 450 గజాల పరిధిలో బిపిఎల్ కుటుంబాల వారు వందశాతం బేసిక్ ధర, 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఇదే విభాగంలో దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు 200శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుంది. 450 గజాలకు మించిన అక్రమణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసి ఉంటుంది. అందుకు సిద్దంగా లేకపోతే ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకుంటుందని ఆయన తెలిపారు.

లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయబోరన్నారు. లబ్ధిదారులు, కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపు దారై ఉండకూడదని, నాలుగు చక్రాలు వాహనం ఉండకూడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ.10,000, పట్టణాల్లో నెలకు రూ.14,000 ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులుగా నిర్ణయించగా, నెలకు రూ.300లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపు ఉండాలన్నారు. మెట్ట, మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించకూడదు. ఆర్‌సీసీ రూఫ్/ఆస్‌బెస్టాస్ రూఫ్‌తో ఇటుక గోడలతో నిర్మాణాన్ని పరిగణన లోకి తీసుకుంటామని ఆయన వివరించారు. ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు, వాటర్ బిల్లులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇప్పటికే స్వీకరించి, పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుంటామని, జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ల పర్యవేక్షణలో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలు పరిశీస్తారన్నారు.

అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ,వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలు స్వీకరించి తహసీల్దార్లు తుది జాబితాను సబ్‌కలెక్టర్, ఆర్‌డీఓకు పంపిస్తారన్నారు.

# ఎందరికో స్ఫూర్తి ప్రదాత డొక్కా సీతమ్మ

**– తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** ప్రతి మంగళవారం జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో జగ్గంపేట జనసేనపార్టీ ఇంచార్జ్ మరియు సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సార్వత్రిక ఎన్నికల అనంతరం డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు.ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ తుమ్మలపల్లి రమేష్ గారు తన సొంత ఖర్చులతో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో కురుమల్ల నాగేశ్వరరావు, రాజనాల శ్రీను, సూరపరెడ్డి నరేష్, గంధం ప్రభాకర్,కాకిలేటి బాబ్జి, పాఠం శెట్టి రమేష్, సత్తి సోమరాజు,గోన శివ, కనకరాజు, అడబాల వీరబాబు,రాంరెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ సెంటర్లో తప్పిపోయి కుర్రాడు



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** ఈ పిల్లవాడు రైల్వే స్టేషన్ సెంటర్లో తప్పిపోయి ఉన్నాడు.అడ్రస్ అడిగితే చెప్పలేకపోతున్నాడు.కుర్రవాడి దగ్గర సెల్ ఫోన్ ఒకటి ఉంది. సెల్ఫోన్లో సిమ్ము తీసి వేరే సెల్లో వేసి బాబు వాళ్ళ తాలుక వాళ్ళకి ఫోన్ చేసి అడగగా బాబు పేరెంట్స్ అపర్ణ టైల్స్ షాప్ లో పనిచేస్తున్నారంటండి అక్కడ నుంచి సెల్ఫోన్తో ఆడుకుంటూ సామర్లకోట రైల్వే స్టేషన్ సెంటర్లోకి వచ్చేసి ఇక్కడ తిరుగుతున్నాడని ట్రాఫిక్ ఎస్ఐ గారి దృష్టికి రావడంతో బాబుని పేరెంట్స్ కి అప్పజెప్పడంలో ఎస్సై అడపా గరగా రావు ప్రయత్నం చేస్తున్నారు.మంగళవారం సాయంత్రం నాటికి బాబు ను వారి తండ్రికి అప్పగించారు.

# తొలి తిరుపతి హుండీల ఆదాయం రూ. 28.10 లక్షలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** లితొలి తిరుపతిగా ప్రసిద్ధి కెక్కిన పెద్దాపురం మండలం శ్రీ శృంగార వల్లభ ఆలయానికి గత 90 రోజుల హుండీల ఆదా యంగా రూ. 28,10,646లు వచ్చింది. ఈ మేరకు మంగళవారం ఆలయంలో హుండీల ఆధాయ లెక్కింపు కార్యక్రమం ఆలయ కార్య నిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చేపట్టిన ఆధాయ లెక్కింపులో దేవాదాయ శాఖ తనిఖీ అధికారి వి ఫణీంద్ర కుమార్, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ హుండీల ఆధాయంగా రూ. 21,40,696, అన్నదానానికి రూ. 6,69,950లు వెరసి 28,10,646ఆధాయం వచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మెయిళ్ల కృష్ణమూర్తి, అర్చకులు పెద్దింటి పురుషోత్తం ఆచార్యులు, పెద్దింటి నారాయణ ఆచార్యులు, కాంద్రకోట చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది ఎస్ లావణ్య, కె హరిబాబు, గ్రామ నాయకులు, భక్తులు పాల్గొన్నారు